

# కొండవీడు

## చరిత్ర వ్యాసాలు











కొండవీడు హెరిటేజ్ సొసైటి

గుంటూరు

**KONDAVIDU**
Compilation of Historical Essays

Edited by
**M. Ravi Krishna**
ravimodugula@gmail.com
7396100173

Published by
**Kondavidu Heritage Society**
Guntur

Publication No. 2

First Print
**27 Sep. 2020**
(World Tourism Day)

Copies : **1000**

Cover Painting :
Anavemareddy with Kondavidu Monuments by
**K. Sivaram Prasad -** 9963513537
Art Teacher, VIVA the School

Cover Design
**Giridhar Lal Arasavelli**
97042 44344

**₹ 200.00**

DTP
V. Chakradhar
99660 43946

Layout
Lakshmi Prasanna Graphics
98660 16690

Sole Distribution
**Sahithi Prachuranalu**
33-22-2, Chandram Building
C.R. Road, Chuttugunta, Vijayawada-4
Ph : 0866-2436642 / 43
sahithi.vja@gmail.com

Printing
**Sri Sri Printers**
Vijayawada
94906 34849

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | అనితల్లి కలువచేరుశాసనము | నేలటూరి వెంకటరమణయ్య | 13 |
| 2. | అల్లాడరెడ్డి – అలఫ్‌ఖానుడు | నేలటూరి వెంకటరమణయ్య | 58 |
| 3. | రెడ్డిరాజుల ఆంధ్రవాఙ్మయపోషణ | నిడదవోలు వెంకటరావు | 62 |
| 4. | కొండవీటి రెడ్డినృపతులు | కోన వేంకటరాయశర్మ | 67 |
| 5. | అల్లయవేమారెడ్డి వేమవరశాసనము | చిలుకూరి పాపయ్యశాస్త్రి | 76 |
| 6. | హరవిలాసము–కుమారగిరి | చిలుకూరి పాపయ్యశాస్త్రి | 85 |
| 7. | వసంతరాజీయము | పోణంగి శ్రీరామ అప్పారావు | 97 |
| 8. | కాటయవేమభూపతి | చిలుకూరి పాపయ్యశాస్త్రి | 117 |
| 9. | కాటయవేముని అన్నవర దానశాసనము | కొల్లూరు హర్షవర్ధనశర్మ | 131 |
| 10. | కాటయవేముని అన్నవర దానశాసనము… | తురగా కృష్ణమూర్తి | 148 |
| 11. | కాటయవేముడు–అతని సంతానము | సి.బి.వి. అప్పారావు | 167 |
| 12. | కాటయవేముడు–అతని సంతానము: ఒక పరామర్శ | తురగా కృష్ణమూర్తి | 178 |
| 13. | కొండవీటిరెడ్డిరాజుల బిరుదావళి–వివరణ | సి.బి.వి. అప్పారావు | 188 |
| 14. | Kommu-Chikkala Plates of Anavotu Reddi dated S.S. 1344. | Bhavaraju V. Krishna Rao | 204 |
| 15. | The Chronology of the Reddis of Kondavidu | M. Rama Rao | 209 |
| 16. | The Sarpavaram Inscription of Kumaragiri Reddi | M. Rama Rao | 216 |
| 17. | Kumaragiri Reddi (1381 - 1403 A.D.) | M. Rama Rao | 220 |
| 18. | The Reddi Kings and their Contributions to Andhradesa | R. Subba Rao | 230 |
| 19. | Pedakomati Vema Bhupala (1403-1420 A.D.) | V. Narayana Rao | 235 |

# అనితల్లి కలువచేరు శాసనము

- నేలటూరి వెంకటరమణయ్య

## మొదటిభాగము

**శాసనచరిత్ర:** ఈ శాసనలబ్ధిని గురించి, ఆకారాదులను గురించి కీ.శే. జయంతి రామయ్యగారు ఇట్లు చెప్పియున్నారు.

> "ఈ శాసనము గోదావరిజిల్లా కాకినాడ తాలూకాలోని ఆర్యవట గ్రామమందు. కాళనాథభట్ల సుబ్రహ్మణ్యముగారివద్ద ఉండగా నా మిత్రులగు దుగ్గిరాల ప్రకాశరావుగారి మూలమున నాకు లభించినది. గ్రంథమంతయు మూడు రాగిరేకులకు ఇరుప్రక్కలను, నాలుగవ రేకునకు ఒక ప్రక్కను చెక్కబడియున్నది. మొదటిరేకునకు ముందు అక్షర సంరణార్థమై ఉత్తరేకొకటి చేర్చబడియున్నది. రేకుల పరిమాణము 11½ × 5½ అంగుళ ములు. ఈ రేకులు అన్నియు ఒక కంకణమున గ్రుచ్చియున్నవి. కంకణం అతికినచోట రాజముద్రయు, దానిపై నందివిగ్రహమును, సూర్యచంద్రుల విగ్రహములును గలవు."[1]

దీనిని సరిచూచుకొనుటకు ఇప్పుడు శాసనపు రేకులు దొరకవు. రాగికై అవి కరగించి వేయబడెనని వార్త. ఇది వాస్తవమే అయినచో విషయము మిక్కిలి విషాదకరము. ఇట్టి అమూల్యమైన శాసనమును స్వల్పలాభమును అపేక్షించి నాశనము చేసినవారిని, శాసనరచయితల మాటలతో "షష్టిర్వర్షసహస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః" అని శపించినను దోషము లేదు. రాగిరేకులకు చక్కని ప్రతిబింబములను తీయించి ప్రకటించిన రామయ్యగారు రాజముద్రికకు ప్రతిబింబమేల తీయించక వదలిపెట్టినారో తెలియదు. ముద్రికకు వారిచ్చిన వర్ణన సరియైనదని తోచదు. కాని అసలు శాసనమే నష్టమైపోయినప్పుడు వీరిచ్చిన వర్ణన, ప్రతిబింబములే పరిశోధకులకు శరణ్యము.

శాసనపుదిమ్మలను అడిగినవెంటనే ఎరవిచ్చిన ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక అధికారులకు నా కృతజ్ఞతాపూర్వక నమస్కారములను సమర్పించుచున్నాను. ఈ దిమ్మలైనను సంపూర్ణముగ శాసనమునకు అంతటికిని లభించలేదు. ఒకటి నష్టమైపోయినది[A].

ఈ శాసనం ఇంతకు ముందు రెండుపర్యాయములు – మొదట దుగ్గిరాల సూర్యప్రకాశరావు గారిచే 'ఆర్యవటశాసనము' అను శీర్షిక క్రింద ఆంధ్రభారతియందును, తరువాత కీ.శే. జయంతి

---

1. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక సంపు. 2, సంచి. 1. పుట 93. *(ఏప్రిల్, 1913)*

**A**. పై పత్రికలో మొత్తం శాసన ప్రతిబింబాలను ప్రచురించారు.

రామయ్యగారిచే ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక యందును ప్రకటితమైనది. చరిత్రాంశములు చక్కగ చర్చింపబడక పోవుటచే మరల దీనిని ప్రకటించవలసిన అవసరము వచ్చినది[B].

**లిపి:** ఈ శాసనము క్రీ.శ. 15వ శతాబ్ద ప్రథమపాదమునందు వేంగీమండలమున వాడుకలో ఉండిన తెలుగులిపియందు వ్రాయబడియున్నది. కత్తు గుండ్రమైనది. అక్షరస్వరూపమును గూర్చి కాని, గుణింతమును గూర్చి కాని విశేషముగ చెప్పవలసిన అంశము లెవ్వియు లేవు. ఇందలి అక్షరములు కాటయవేముని తొత్తరమూడి శాసనాక్షరములను పోలియున్నవని రామయ్యగారు వ్రాసియున్నారు. వాని ప్రతిబింబములు ఎచ్చటను ముద్రింపబడలేదు. రాగిరేకులుండు తావు తెలియదు. కావున పోల్చి చూచుకొనుటకు వీలుకలుగలేదు. కాని యింత పొంకముగ లేకపోయినను, అన్నదేవచోడుని రాజమహేంద్ర మ్యూజియం తామ్రశాసనాక్షరములకు ఈ శాసనాక్షరములతో కొంత పోలిక కానవచ్చుచున్నది[2]. అన్నవేమారెడ్డి పచ్చనితాండిపఱ్ఱు[C] శాసనాక్షరములు గూడ ఇట్టివే[3]. దీనికి పూర్వం ఏబదివర్షములనాటి అక్కలపూండిశాసనమందలి అక్షరములకును వీనికిని చాల పోలిక గానవచ్చుచున్నది[4].

**భాష:** శాసనభాష సంస్కృతము. సర్వమును శ్లోకరూపముననే రచియింపబడినను, శాసనాద్యమున 'అవిఘ్నమస్తు' అను మాట ఒకటియు, అంతమున 'మంగళమహా శ్రీశ్రీశ్రీ శ్రీమార్కండేశ్వరా'యను విడిమాటలు రెండును గానవచ్చుచున్నవి. శాసనభాష సంస్కృతమైనను దానము చేయబడిన గ్రామసీమలను వర్ణించుపట్టున కొన్ని తెనుగుమాటలు కానవచ్చుచున్నవి. మాడ్తపుంత, పుట్టపుంత, తోంటపుంత, మఱ్ఱిపుంత, జమ్మిపుంత, ప్రేకేటిపుంత, నూంతిపుంత ఇత్యాది. నానాజాతివృత్తములు ఇందు డెబ్బదిఆరు కలవు.

**శ్రీమార్కండేశ్వరా:** కడపటిమాటయగు "శ్రీమార్కండేశ్వరా' అనునది శాసనదాత యొక్క సంకేతనామము కావచ్చును. ఆ కాలమున రాజులలో అనేకులు తమ ఇష్టదైవనామముననే సంకేతనామముగ స్వీకరించి తామొసగు దానశాసనాదికములందు ఈ నామముతో సంతకము చేయుట ఆచారమైయుండెను. మొదట ఈ ఆచారము విజయనగర సామ్రాజ్యసంస్థాపకుడగు హరిహరరాయలనాడు ఆరంభమాయెనని తలచెదను. రాయరాజ్యమునకు అంతటికిని అధిపతి పంపావిరూపాక్షస్వామి. అతని ప్రతినిధి హరిహర రాయలు కావున, దానశాసనములందేమి, ఇతర రాజకీయ పత్రములయందేమి సంతకము చేయవలసి నప్పుడు సామ్రాజ్యమునకు ఒడయుడైన విరూపాక్షస్వామి పేరనే 'శ్రీవిరూపాక్ష' అని సంతకము చేయుచువచ్చెను. తరువాత పదునారు, పదునేడు శతాబ్దములందు సామ్రాజ్యపీఠమును అధిష్ఠించిన వీరవైష్ణవమతానుయాయులైన కొందఱు రాయలు సంకేతనామమును 'శ్రీవెంకటేశ్వరా'యని మార్చుకొనిరి. విజయనగర సంస్థాన ప్రాబల్యము అతిశయమగుకొలదియు రాయల పలుకుబడి హెచ్చయి వారి రాజ్యమున వాడుకయందు ఉండిన ఆచారవ్యవహారములు దాక్షిణాత్యహిందూరాజులకు అందరికి మేలుబంతులాయెను.

---

**B.** కలువచేరు శాసనము గురించిన ఆ రెండు వ్యాసాలనూ పరిశీలించటమైనది. వాటితో పోలిస్తే నేలటూరివారి వ్యాసంలో విపులమైన చర్చ ఉండటంతో, ఈ ఒక్క వ్యాసాన్నే ఈ సంకలనంలో చేర్చాను.

**2.** ఎపి. ఇండికా సం.26, నెం.2.

**C.** గుంటూరు జిల్లా, పొన్నూరు సమీపమందలి పచ్చలతాడిపఱ్ఱు?

**3.** ఎపి. ఇండికా సం.21, నెం.41 బి.

**4.** ఎపి. ఇండికా. సం.13, పుట 239.

# అనితల్లి కలువచేఱు శాసనము

## మూలము

### మొదటి రేకు : మొదటి ప్రక్క

1. అవిఘ్నమస్తు శ్రేయశ్శాశ్వత మాతనోతు స హరియ్యః క్రీడయా క్రోడతాం ప్రాప్త స్సప్తస
2. ముద్రపాథసి సముద్రిక్తేస్తి[1] రాత్మావిశణ। వేశంతోదకవత్సకృ ద్వివలనా త్సిక్తాఖిలాంగస్తతః పంకా
3. లేపముపేత్య కించిదథ భూదారోభవత్రాప్తభూః। 1। అవతు గజోదితవపుర పృగజోదితవపు రుదా
4. ర మాదిమహః। భూతేశసంభవ మపి ప్రథిత మభూ తేశసంభవ ర్వే[2] । 2। వామాంగే భీరుతోపేతో దక్షిణాంగే స
5. పౌరుషః పాయాత్పశుపతి ర్ద్వీపిద్వివసింహాదిమర్దనః। 3। ఉదయాస్తాచలోత్తంసా విందు మార్తండమ
6. ండ్డలౌ। రత్నాదీపా వివోద్దండౌ తాండవే పురవైరిణః । 4। వరుణావరోధలలనా లలాటికా గగనాపగా కమలి
7. నీ మృణాలికా। స్మరరాజదిగ్విజయవైజయంతికా పరిజృంభతే ప్రతిపదిందురేఖికా। 5। చతురానన
8. జనికర్త్తుర్విష్ణో రుదభూచ్చ ముఖభుజోరుపదాత్। వర్ణ్యం చాతుర్వర్ణ్యం ధృతయే ధర్మ్మార్ధకామ
9. మోక్షాణాం। 6। పదారవిందా త్పరమస్య పుంసో జాతి శ్చతుర్ధ్థీ క్షితిజాహ్నవీభ్యాం సహైవ జాతా
10. సహజే తదస్యా జాతేః క్షమాపావనతే సుజాతే। 7। తత్రాగ్రజాతిజా విప్రాః ప్రాప్త విద్యా స్తపస్వినః। షట్కర్మ్మనిర
11. తాశ్రౌతస్మార్త్తవర్తనతత్పరాః। 8। ద్వితియ్యజాతిప్రభవాస్తు శూరాదానాంబు ధారార్ద్ర కరారవిందాః। స దైవ దే
12. వావని దేవపూజాపరాః పరం పాలితసర్వవర్ణ్నాః। 9। కుర్వంతికర్మ సహజం కర్షణ వాణిజ్య పాశుపాల్యాది। కృ
13. త దేవగురుమహీసురపూజా వైశ్యా స్తృతియ్యజాతియ్యాః। 10। అకృతౌ పాపవిహీ నాః కృతౌ తు ఘనపుణ్య
14. ఫలవిశేషభుజః। శూద్రా శ్చతర్థ జాతిప్రభవాః శూరాః పరోపకారపరాః। 11। వైశ్యాః ప్రశాంత్యాచరణప్రధా

---

**1.** స్థి **2.** ంవః

## రెండవ రేకు: రెండవ ప్రక్క

46. పతేయ్యా ఆసీ త్సూన్వగ్రజానుజసుహృత్సచివాది రూపః।37। శ్రీమత్కాటయ భూపతే ర్భుజభృతో నప్తా ప్ర
47. తాపోన్న తేః పౌత్రో మారమహీశ్వరస్యతనయ శ్రీ కాటయోర్వీవిభోః। జామాతా ప్రభురన్న వోతనృపతే ర్వే
48. మక్షమాధీశ్వరో యస్యాసీ త్సకుమారగిర్యధిపతి స్స్యాలః పతిర్ద్రైవతం।38। మాలా మమ్లానపుష్పా మివ శిర
49. సి వహ న్యస్య భూభర్తుర్రాజ్ఞా మువీర్వం ఖర్వీకృతారిక్షితిపతి రఖిలా మప్రతీపప్రతాపః। జిత్వా సామ్రాజ్యలక్ష్మీ
50. మనుపమ విభవాం జృంభయ న్సంభృత శ్రీకీర్త్తిస్సేవాప రోభూత్కొమరగిరివిభోః కాటయాధీశవేమః।39।
51. వేమవిభుర్లక్ష్మీవా నంగీకృతసర్వమంగళో జిష్ణుః। ప్రద్యుమ్నం శక్తిధరం జయంత మయతిస్మ సుతకుమారగి
52. రిం।40। జాతమాత్రేణ జాతోఽసౌ సర్వసర్వంసహేశ్వరః। ఆదిగర్భేశ్వరః ఖ్యాతః కుమారగిరి భూపతిః।41।
53. యస్యా వేమనృపాలో జనకో దొడ్డాంబికా తు జనయిత్రీ। సా దీవ్యత్యనితల్లీ సమూర్త్తి రివ దేవభూమిదేవశ్రీ
54. ।42। వేమక్షితీశతిలకే థ కథావశేషే భర్తా కుమారగిరి రస్య సుతో భువో భూత్। పశ్చాద్ధరాధిపతి భావజు
55. గుప్స యేవ స్వస్థాన ఏవ స కుమారగిరీశ్వ రోపి।43। అథ వేమేశ్వరబంధు ర్విలసతి భువన ప్రశస్తగుణసింధుః
56. దొడ్డయఅల్లనరేంద్రః ప్రథితమహాసమరకేళి నిస్తంద్రః।44। స్వామిద్రోహపరాయణ కున్నపతి జలరాశి
57. జలనిమగ్నధరాం। దొడ్డయయల్లనరేంద్రో హరి రివ సౌకర్య్యాత స్సముద్ధ్రతవాన్।45। దురితరహిత
58. చిత్తో దొడ్డయాల్లాడభూపో భువమరిజనవశ్యాం భూయసా హృత్య దోష్ణా। విమలగుణయుతాయా
59. ం వేమభూపాత్మజాయా మవనిసురసుధాయా మన్నితల్యాం న్యధత్త।46। భూలోక భాగ్యోదితకల్ప
60. వల్లీ శిష్టాశ్రితానిష్టవిభేదభల్లీ। పవిత్రచారిత్రవధూమతల్లీ వేమక్షితీశస్య సుతాన్నతల్లీ।47। త

# రెండవ భాగము

## (1) కాకతివంశము:

**వంశోత్పత్తి:** శాసనోక్త కాకతిరాజ చరిత్రమున వారి వంశమునకు మూలపురుషుడు గుమ్మడితీగ యందు పుట్టినట్లు 21వ శ్లోకము నందు ఉన్నది.

> కాకత్యాః పరశక్తేః కృపయా కూశ్మాండవల్లికా కాచిత్।
> పుత్ర మసూత తదేత త్కులమనఘం కాకతియ్యసంజ్ఞ మభూత్॥

ఈ శ్లోకము కాకతీయులను శూద్రులని సూచించుచున్నదని జయంతి రామయ్యగారు వ్రాసియున్నారు.

> "ఇంతియకాక కాకతి అను పరాశక్తి కృపవలన ఒకానొక గుమ్మడితీగ కొడుకుని ఒకని కనెననియు, ఆతని వంశము ఆ కారణమున కాకతీయవంశ మయ్యెననియు ప్రస్తుత శాసనమున యీ వంశమునకు అమానుషోత్పత్తి కల్పింపబడుటకూడ యీయూహను *(కాకతీయులు శూద్రులను)* దృఢపఱచుచున్నది...సామాన్య వంశములో పుట్టినవారు ఉన్నతస్థితికి వచ్చినపిదప తమ వంశమునకు అదివఱకు లేని మహత్త్వమును గల్పించుకొన్నందుకు ఉదాహరణములు అనేకము గలవు.[1]

కాకతీయులు శూద్రులని అన్యాధార మూలమున నిశ్చయమైన కావచ్చును. గుమ్మడితీగ కథ మాత్రము వారు శూద్రులని నిర్ధారణ సేయుటకు ఎంత మాత్రమును సహాయకారి కాజాలదు. కథ వంశమహత్త్వప్రకటనకై కల్పింపబడలేదు, కులదేవతతోడి సంబంధమును తెల్పుటకై నిర్మాణము కావింపబడినది. కాకతీయులు దుర్గోపాసకులు. దుర్గాదేవి సమస్త ప్రపంచమునకువలే వారికిని తల్లి. ఇతరులకంటె తమకు జగన్మాతపె ఎక్కువ భక్తి గలదనియు, ఆ జగన్మాతకు తమయందు పుత్రవాత్సల్యము కలదనియు నమ్మి తామామెకు పుత్రులమని నమ్మిరి. కూశ్మాండము కేవలము గుమ్మడితీగ మాత్రము కాదు. కూశ్మాణ్డనీ నామాంకితయగు దుర్గాదేవికి ఉనికిపట్టు. ఈ భావమే గుమ్మడితీగకథయందు గూఢ రూపమున దాగియున్నది. కావున ఈ కథను ఆధారపఱచుకొని కాకతీయులు శూద్రులనుటకు వలనుపడదు.

**వంశచరిత్ర:** ఇందు వర్ణింపబడిన కాకతివంశ చరిత్రము అసంపూర్ణము. మధ్య గణపతిపాలనతో ఆరంభమైనది. తత్పూర్వపురాజులను యీ ప్రశస్తిరచయిత ఏల పేర్కొనలేదో తెలియదు. గణపతియు, అతనికి తరువాత అతని కుమారిత రుద్రమదేవియు, పిమ్మట ఆమెదౌహిత్రుడగు ప్రతాప రుద్రదేవుడును రాజ్యము సల్పినట్లు చెప్పబడియున్నది. ఇందు క్రొత్తవిషయము లెవ్వియు లేవు. కాని 26వ శ్లోకమునందు ప్రతాపరుద్రునికి 'నరపతి' అను బిరుదుండినట్లు చెప్పియున్నది.

---

**1.** ఆం.సా.ప. పత్రిక సంపు.2, సంచి.1, పుట 97.

గజపతి రుత్కళనాథః పాశ్చాత్యాధీశ్వరోఽ శ్వపతిః।
తాభ్యాంనరపతి రధికః ప్రతాపరుద్రో యత స్త్రిలింగేశః॥

పై శ్లోకమునందు చెప్పబడిన 'గజపతి' 'అశ్వపతి' 'నరపతి' బిరుదములు కడు ప్రాచీనములు. ఇందు 'గజపతి రుత్కళనాథః' అని చెప్పియున్నది. కాని వాస్తవముగ ఈ బిరుదు కళింగాధీశ్వరులది. కాటయవేమారెడ్డి గాంగవంశీకులగు కళింగగజపతులను ఉత్కళమునకు నెట్టి చిలుకసముద్రము పర్యంతము గల యావత్కళింగదేశమును స్వాధీనపఱచుకొనెను, అప్పటినుండియు మన శాసనకాలమువఱకును ఆ దేశము రెడ్డిరాజుల స్వాధీనమందు ఉండెను. గజపతి బిరుదాంకితులగు కళింగగాంగరాజుల అధికార మప్పుడు ఉత్కళదేశమందే చెల్లుబడి అగుచువచ్చిన కారణమున ఈ ప్రశస్తికారుడు 'గజపతి రుత్కళనాథః' అని చెప్పియుండును. కళింగము ఏనుగులకు చిరకాలమునుండియు ప్రసిద్ధి పొందినది. కళింగరాజు బలమంతయు అతని ఏనుగులదళముపై ఆధారపడిఉండుటచేత అతనికి గజపతియని పేరు వచ్చెను. కళింగోత్కళనాథులకు తప్ప ఈ బిరుదు ఏరాజులకు ఉండినట్లు తోచదు.

'అశ్వపతి' యని బిరుదు మొదట కాన్యకుబ్జేశ్వరులగు గూర్జరప్రతీహారులకును, తరువాత మాళవ పరమారులకును, అనంతరము దేవగిరి యాదవులకును ఉండెను. అశ్వబలము అధికముగ ఉండుటచే ఈ బిరుదు వచ్చినట్లు తోచుచున్నది. ప్రస్తుతశ్లోకమున 'పాశ్చాత్యాధీశ్వరోఽ శ్వపతిః' అని ఉన్నది. పాశ్చాత్యాధీశ్వరులు అనగా తురకలు, మహమ్మదీయుల సత్త అంతయు వారి అశ్వదళముపై ఆధారపడి ఉండినది. ఢిల్లీసుల్తానులు లక్షల కొలది గుఱ్ఱములను కొని కాపాడుచు వచ్చిరి. ఇచట పేర్కొనబడిన పాశ్చాత్యాధీశ్వరుడైన అశ్వపతి ఢిల్లీ సురత్రాణుడు.

ఇక 'నరపతి' బిరుదము రాష్ట్రకూటులకు ఉండినట్లు తోచుచున్నది. మాన్యఖేటపురమును రాజధానిగ ఏలిన రాష్ట్రకూటచక్రవర్తులకు అందఱికిని నరేంద్రదేవుడను బిరుదుండినట్లు వారి శాసనములవల్ల తెలియవచ్చుచున్నది. వీరి అధికారమును కూలద్రోసి, సామ్రాజ్యమును ఆక్రమించుకొని కల్యాణకటకమును రాజధానిగ ప్రజాపాలన మొనర్చిన పాశ్చాత్య చాళుక్యచక్రవర్తులు తాము నరపతులమని చెప్పుకొనిరి. కాకతీయులు మొదట కల్యాణిచాళుక్యులకు సామంతులై ఉండి కాలక్రమమున వారి అధికారము క్షీణించగా స్వతంత్రులగుట అందఱకును తెలిసిన సుప్రసిద్ధచరిత్రాంశమే. వరాహలాంఛనమువలె నరపతిబిరుదమును కల్యాణిచాళుక్యుల దగ్గరనుండియే కాకతీయులకు సంక్రమించియుండవలయును, కాని వీరికి నరపతి బిరుదుండినట్లు ఈ శాసనమునందు తప్ప మఱియెచ్చటను గానరాకపోవుటమాత్రము చిత్రమే.

**మహమ్మదీయ అవాంతరము:** ప్రతాపరుద్రునితో కాకతీయుల దొరతనము సమాప్తినందినది. మహమ్మదీయులతోడి యుద్ధమున ఇతడు ఓడి వారిచే బందీకృతుడాయెను. అంతట వారు హిందూ స్వాతంత్ర్యమును కూలద్రోసి దేశమును ఆక్రమించుకొనిరి. ఈ వృత్తాంతము ఈ శాసనమందు 27వ శ్లోకమున వర్ణింపబడినది.

# రెడ్డిరాజుల ఆంధ్రవాఙ్మయపోషణ

**– నిడదవోలు వెంకటరావు**

*(ఈ వ్యాసంలో నిడదవోలువారు తమిళదేశంలోని రెడ్డి సంస్థానాలు చేసిన తెలుగు సాహిత్యసేవను చర్చించారు. ఆ సంస్థానాధిపతులు అనవేమారెడ్డి సంతతివారని, వీరు మొదట ఆనెగొంది (కర్ణాటక రాష్ట్రం, కొప్పళ్ జిల్లా) ప్రాంతంలో 'కాపుతనం'గా (వ్యవసాయదారులుగా) ఉన్నారట. ఆ వంశీకుడైన చినఎఱ్ఱమరెడ్డి ప్రదర్శించిన శౌర్యంచేత రాయల మన్నన పొంది తొరయూరు పాలెగారు పదవిని పొందాడట. పాండ్యనాయకరాజులు (సంపా. టి. శ్రీధరమూర్తి, గవర్నమెంట్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ, చెన్నై, 1999) పుట 170లోని తొరయూరు పాళెగారు కైఫీయత్ పైసంగతులను పేర్కొనటంతో నిడదవోలువారి వ్యాసాన్ని ఈ సంకలనంలో చేర్చాను. ఈ సంస్థానాధీశుల ఆశ్రితకవుల కావ్యాలలోని బిరుదావళి చాలాభాగం రెడ్డిరాజుల బిరుదావళితో పోలి వుంది.)*

## తురైయూరు

దక్షిణదేశమున నేడు తిరుచనాపల్లికి (త్రిశిరపురము) యిరువదేడుమైళ్ల దూరమున 'తురైయూరు' అను సంస్థానము గలదు. దీని పూర్వనామము 'తీర్థపురి'. ఈ సంస్థానికులైన రెడ్డిరాజులు శ్రీకృష్ణరాయల కాలమున ఆ ప్రాంతములకు పాలకులై వెలసిరి. వారిలో వేంకటాచలరెడ్డి అను నాయకుని ప్రోత్సాహము వలన కుందుర్తి వేంకటాచలకవి "కార్తికమాహాత్మ్యము" అను ఆఱాశ్వాసముల పద్యప్రబంధము రచియించెను. వేంకటాచలకవి యీ వరకే ఆంధ్రకవులచరిత్రమూలమున సుపరిచితుడు. ఈతని వేఱొకకృతి "మిత్రవిందాపరిణయము" క్రీ.శ. 1888 సంవత్సరమున 'అముద్రితగ్రంథ చింతామణి' అను పత్రికయందు ప్రకటితమైనది. ఈతడు క్రీ.శ. 1704–1732 వఱకును మధురను పరిపాలించిన ప్రసిద్ధభాషాపోషకుడు విజయరంగచొక్కనాథనాయకుని ఆస్థాని.

ఈతడు కార్తికమాహాత్మ్యమున తీర్థపురిని, తత్పురిపాలకుని నిట్లు వర్ణించియున్నాడు.

ఏ రాజధానికి నిరుచక్కి గోపాల
    వేంకటాచలపతుల్ వెలయుచుందు
రే పురిమధ్య సందీపితుం డగుచు నం
    దీశ్వరుండు వసించు గృపను మనుప
నే పట్టణం బయోధ్యాపురంబునకు జో
    డై పరాభేద్యమై యలరుచుండు
నే పుటభేదనం బాపూర్ణరుచిరాష్ట
    లక్ష్మీనివాసమై లలి జెలంగు

నట్టి తీర్థపురీపాలనాతివేల
ధర్మపథవర్తి చంద్రికాధవళకీర్తి
తార్ణవాతాత్మజధ్వజాద్యఖిల బిరుద
విదిత చక్రాయుధార్జున విభవు డతడు.

**వచనము:** "పాండ్యశత్రు గజకేసరి బిరుదాంకుండు, రాయవేశ్యాభుజంగుడు, పంటకుల కలశపాదోధి రాహతమీన, బలిగోలులింగ, నృపపుంగవ, కులపాలికా పేర్యంబికా నిర్భరగర్భశుక్తిముక్తాయమానుండునుగు వేంకటాచలమహీమహేంద్రుడు నన్ను బిలిపించి యిట్లనుచు బలికె."

మెకంజీ దొరవారి సంగ్రహములందును, స్థానికచరిత్రలయందును యీ తురైయూరు సంస్థాన చరిత్ర చక్కగా తెలియవచ్చుచున్నది. ఆ చరిత్రను అనుసరించి తురయూరురెడ్డిరాజుల వంశవృక్షమును, వారు పాలించిన కాలపరిమితిని యీ క్రింద చూపుచున్నాను.

ఈ రెడ్డిరాజులు పంటరెడ్లు. నెల్లూరి మండలమున పల్లవోలిసీమ[A] వీరి కాపురము. శ్రీకృష్ణరాయల కాలమున అన్నారెడ్డి, మారారెడ్డి అను యిరువురు సోదరులు ఆతనికడ నాయకులైయుండిరి. కృష్ణదేవరాయలు దక్షిణదేశము జయించిన వెనుక కొల్లడమునకు ఉత్తరముగ ఉండు ములైనాడు, తీర్థగిరి ప్రదేశములలో దోపిడిగాండ్ర ఒత్తిడి అధికముగ ఉండుటచే యీ అన్నదమ్ములు యిరువురిని వారిని అణచుటకు పంపెను.

---

**A.** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని గ్రామం పల్లవోలు. క్రీ.శ. 7వ శతాబ్దంలో పల్లవుల పాలనాకాలంలో ఇది ఒక పరిపాలనా కేంద్రమగుటచేత, పల్లవోలు అనేపేరు వచ్చిందట. తురైయూరు పాలకుల బిరుదావళిలో 'బల్లవోల్ శాసనుండు' అనే బిరుదులోని 'బల్లవోల్' పల్లవోలే.

# అల్లయవేమారెడ్డి వేమవరశాసనము

– చిలుకూరి పాపయ్యశాస్త్రి

శ్రీనాథుడు కాశీఖండము కృత్యాదిలో తనకు ఆశ్రయదాతయైన వేమభూపాలుని మహత్వమును ఉగ్గడించుచు, ఆంధ్రక్షమామండలాఖండలుడైన ఆ భూవిభుని త్యాగవైభవమును యీ విధముగ వర్ణించి ఉన్నాడు.

ధరియింప నేర్చిరి దర్భవెట్టెడు వ్రేళ్ల
 లీల మాణిక్యాంగుళీయకములు
కల్పింప నేర్చిరి గంగమట్టియమీఁదఁ
 గస్తూరికాపుండ్రకములు నొసల
సవరింప నేర్చిరి జన్నిదంబుల మ్రోలఁ
 దారహారములు ముత్యాలసరులు
చెరువంగ నేర్చిరి శిఖల నెన్నడుముల
 గమ్మని క్రొత్తచెంగల్వవిరులు

ధామముల వెండి పైఁడియఁ దడఁబడంగ
బ్రాహ్మణోత్తము లగ్రహారములయందు
వేమభూపాలుఁ డనుజన్ము వీరభద్రు
ధాత్రి నేలింప గౌతమీతటమునందు.

(కాశీ 1–37.)

ఈ పద్యమునందు అల్లయవేమారెడ్డి, తన అనుజుడగు వీరభద్రారెడ్డిచే రాజమహేంద్రవర రాజ్యమును పాలింపచేయుచుండగ, గౌతమీతీరాగ్రహారవాసులయిన బ్రాహ్మణులు బహువైభవములతో విరాజిల్లుచుండిరని శ్రీనాథునినోట మనకు వినవచ్చినది. ఈ పద్యము భీమేశ్వరపురాణ కాశీఖండములలో ఏకరూపముగ కూర్పబడినది. మఱియు యీ పద్యమున వేమారెడ్డి ఆశ్రయము లభించిననాటి శ్రీనాథుని మూర్తివిభవము కూడ గోచరించుచున్నది.

భీమేశ్వరపురాణ కాశీఖండ కృత్యాదులలో శ్రీనాథుడు ప్రధానముగ వేమభూవిభుని ప్రశస్తిని ఉగ్గడించుచు జతగూర్చిన వాక్యములు అన్నియును చారిత్రకముగా పరమసత్యములు. ఆ వాక్యములకు ఉపష్టంభకములుగా మనకు ఆతనినాటి శాసనములు ఉపలబ్ధములగుచునే ఉన్నవి. అల్లాడవేమారెడ్డి

గౌతమీతీరమునందు వేదవేదాంగవిదులయిన బ్రాహ్మణులకు అగ్రహారములు దానము చేసెననుటకు, అతడు నెలకొల్పిన వేమవరశాసనమే తార్కాణము![1]

ఈ శాసనము 115 సంస్కృత శ్లోకములు కలిగి, కవితావిభవముతో కూడిన ఖండకావ్యమై వెలయుచున్నది. ఈ శాసనమూలము చెక్కియుంచిన రాగిఱేకులు నేడు లండను నగరములోని వస్తు ప్రదర్శనశాలలో హిందూదేశపు ప్రాచ్యపుస్తకశాఖలో నెలకొల్పబడి ఉన్నట్లు యీ శాసనమును ఆంగ్లాక్షరములలో ప్రకటించిన 'బర్నెట్టు' దొర తెలిపియున్నారు[2]. ఈ శాసనమునందలి సంస్కృతశ్లోకములు, తుదిని గ్రామసీమా విభాగమును తెలుపు వచనము ఆనాటి తెలుగులిపిలో వ్రాయబడి ఉండినట్లు ఆ దొరవారి వ్రాతనుబట్టి తెలియవచ్చుచున్నది. అందు శాసనప్రతిబింబములు మాత్రము కూర్చబడలేదు. ఆంగ్లాక్షరములలో సమగ్రశాసనము ప్రకటింపబడినది. ఈ శాసనముద్వారా వేమారెడ్డి పాలనమునాటి చారిత్రకాంశములు ఎన్నియో మనకు తెలియవచ్చుచున్నవి. ఆ విషయమును కొంత వివరించెదను.

ఈ దానశాసనము, అల్లయవేమారెడ్డి తుల్యభాగతీరమందున్న 'మహేంద్రవాడ, వెదురుపాక'అను గ్రామములు రెండిటిని గలిపి 'అల్లాడరెడ్డి వేమవరము' అని తన పేరు బ్రాహ్మణులకు అగ్రహారముగా ఇచ్చునపుడు రచింపజేయబడింది. అందలి విషయము ఈ తీరుగనున్నది.

శ్లో. తుల్యభాగాతటే వేమభూపాల స్సమదిత్సత।
అగ్రహారం ద్విజన్మేభ్యస్సమగ్రాహార మగ్రియమ్॥

ఏకంగ్రామం కృత్వాగ్రామా వెద్రిపాక పినమహేంద్రాడౌ।
కృత్వాచ వేమభూపో నిజనా మ్నాల్లాడరెడ్డి వేమవరమ్॥

శ్రీసప్తగోదావర తుల్యభాగ మధ్యేగ్రహారో మహనీయ సస్యః।
ఆచంద్ర మాతారక మాదినేంద్ర ముజ్జృంభతాం వేమనృపాల ధర్మః॥

గోదావరీ సప్తశాఖలలో మొదటిది తుల్యభాగ. దాని తీరమున నేటి రామచంద్రపురము తాలూకాకు సంబంధించి మహేంద్రవాడ, వెదురుపాక అను గ్రామములు రెండుగలవు. ఈ శానమునందు 'వెదురుపాక' 'వెద్రిపాక'గను, మహేంద్రవాడ 'పినమహేంద్రాడ'గను వాకొనబడినవి. దక్షారామమునకు యీ వెదురుపాక గ్రామము వాయవ్యముగ మూడు క్రోసుల మేరలో ఉన్నది. భీమేశ్వరాలయమునకు ముందున్న

**1.** See. Epi. Ind. Vol.XIII PP. 237 to 257. Saka 1356. A.D. 1434.

**2.** This 'Grant' was presented by Sir Walter Elliot in 1887 to the trustees of the British Museum, where it is now preserved in the Department of Oriental printed books and Manuscripts, with the register number "Indian Charters 26". A slip of paper pasted on the back, which gives an abstract of the Contents and other notes, state that it was received from Rajahmundry Epi. Ind. Vol.XII PP. 237.

# వసంతరాజీయము

**- పోణంగి శ్రీరామ అప్పారావు**

'వసంతరాజీయము' రెడ్డిరాజగు 'కుమారగిరి'చే (క్రీ.శ. 1385-1402) రచింపబడిన నాట్యశాస్త్ర గ్రంథము. ఈ కుమారగిరిరెడ్డికి 'వసంతరాయలు', 'కర్పూరవసంతరాయలు' అను బిరుదులు కలవు. ఈ బిరుదులను బట్టియే అతని నాట్యశాస్త్రము 'వసంతరాజీయము' అనబడినది.

ఈ వసంతరాజీయము గ్రంథమంతయును లభింపకపోవుట ఆంధ్రుల దురదృష్టమని చెప్పక తప్పదు. ఈ గ్రంథమునుండి ఆయా వ్యాఖ్యాతలు తమతమ వ్యాఖ్యానములందు ఉదాహరించిన లక్షణ శ్లోకములను బట్టి దీని స్వరూపమును మాత్రము కొంత ఊహించుటకు వీలగుచున్నది.

'వసంతరాజీయము' అను పేర నిడుదవోలు వేంకటరావుగారు 'పాఠక్' స్మారకసంచికలో ఒక ఆంగ్లవ్యాసమును ప్రకటించినారు. ఆ వ్యాసమునందు రెడ్డిరాజుల చరిత్ర వివరింపబడినది. అంతమున మాత్రము వసంతరాజీయమందలి తొమ్మిది శ్లోకములు ఉదాహరింపబడినవి. శ్రీమాన్ కృష్ణమాచార్యులుగారు కూడ తమ 'సంస్కృతవాఙ్మయచరిత్ర'లో ఈ శ్లోకములనే ఉదహరించియున్నారు.

ఇప్పుడు నేనింకను చాల శ్లోకములను సేకరించినాను. వానిని సహృదయుల పరిశీలనార్థము నివేదించుటకే ఈ నా ప్రయత్నము.

వసంతరాజీయ శ్లోకములను తమ తమ వ్యాఖ్యానములందు ఉదహరించినవారిలో కాటయవేముడు ముఖ్యుడు. కాటయవేముడు కుమారగిరియొక్క బావమఱది. ఇతడు కాళిదాస ప్రణీతములగు మూడు నాటకములకును 'కుమారగిరిరాజీయము' అను పేర వ్యాఖ్యలను రచించెను. వసంతరాజీయ శ్లోకములను పేర్కొనిన రెండవవ్యాఖ్యాత తిమ్మరుసు మేనల్లుడగు నాదెండ్ల గోపమంత్రి. ఇతడు కృష్ణమిశ్రుని ప్రబోధ చంద్రోదయమునకు 'చంద్రిక' అను వ్యాఖ్యను రచించెను. వ్యాఖ్యాతృచక్రవర్తియగు మల్లినాథసూరి శిశు పాలవధ వ్యాఖ్యలోను, వాని కుమారుడగు కుమారస్వామి ప్రతాపరుద్రీయవ్యాఖ్యలోను వసంతరాజీయము నుండి చెరియొక శ్లోకమును పేర్కొనియున్నారు. నేను చూచినది ఇవి మాత్రమే. ఇంకను ఎందఱు వ్యాఖ్యాతలు వసంతరాజీయ శ్లోకములను పేర్కొనిరో తెలియదు.

నేను పరిశీలించిన పై వ్యాఖ్యలు అన్నియును ముద్రితములే. వాని వివరములను యీ క్రింద ఒసంగుచున్నాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kondaveedu**

* * *